

బాలానగర్ : సురారంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లే

- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

బాలానగర్, నవంబర్ 7 : కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే రాష్ట్రంలో మళ్లి కటిక చీకట్లు ఏర్పడడం ఖాయమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని సురారం, కుర్వగడ్డతండా, మేడిగడ్డతండా, గంగాధర్‌పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు యువకులు, మహిళలు, బీఆర్ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతి ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ బీఆర్ఎస్‌కు ఓటేయాలని, మళ్లీ తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని నమ్మితే తెలంగాణ మళ్లీ దళారి రాజ్యం వస్తుందన్నారు. 60 ఏండ్ల కాలంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కరెంటు కష్టాలు తప్పలేదని, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామన్నారు. ప్రతి పక్ష పార్టీలు చేసే విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. కార్యక్రమంలో టీజీసీసీ చైర్మన్ వాల్యానాయక్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కల్యాణి, వైస్ ఎంపీపీ వెంకటాచారి, ఎంపీటీసీలు అభిమాన్యురెడ్డి, ప్రదీప్‌కుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సోమ్లానాయక్, సుప్ప ప్రకాశ్, లక్ష్మణ్‌నాయక్, జగన్‌నాయక్, శ్రీధర్‌గౌడ్, నరేందర్, లింగం, కృష్ణ పాల్గొన్నారు.

# తాగునీళ్లు ఇవ్వలేని కాంగ్రెస్ దద్దమ్మలు

- ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారూ
- కులవృత్తిదారుల జీవితాల్లో వెలుగులు నింపింది బీఆర్ఎస్ ప్రభుత్వం
- భవిష్యత్ బాగు కోసం మంచి చేసే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి
- జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, నవంబర్ 7 : 55 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ నాయకులు కనీసం తాగునీళ్లు ఇవ్వలేని దద్దమ్మలు.. ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చంద్రా గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో నాయీబ్రహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు. 11 సార్లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కనీసం తాగునీళ్లు ఇవ్వలేని కాంగ్రెస్ దద్దమ్మలు అని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు కరెంటు, నీళ్ల కోసం కష్టాలు పడేవారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులకు ప్రజలకు మేలు చేయాలనే సోయి ఉండదని చెప్పారు. దౌర్భాగ్యమైన కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలకు మోసపోవద్దని, ప్రజలకు మేలు చేసే బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. సీఎం సీఎం కేసీఆర్ చేపట్టిన కార్యక్రమాలతో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా బాగుపడుతున్నారని చెప్పారు. నాయీబ్రహ్మణులకు ఉచిత కరెంటుతో పాటు అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. నీరుపేద నాయీబ్రహ్మణులకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారని చెప్పారు. నాయీబ్రహ్మణుల కోసం హైద్రాబాద్‌లో రూ.వంద కోట్లు నిధులతో భవనాన్ని నిర్మిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తు కోసం మంచి చేసే బీఆర్ఎస్ పార్టీకి మద్దతు నిలవాలని కోరారు.

### బీఆర్ఎస్ ప్రభుత్వానికే మా మద్దతు

గత పాలకులు గౌడ కుల వ్యవస్థను నిర్వీర్యం చేశారని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే మా బతుకులు బాగుపడ్డాయని.. గీత కార్మికులకు బీమా సదుపాయంతో పాటు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మంచి పనులు చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని గౌడ సంఘం నాయకులు ప్రతిజ్ఞ చేశారు. జడ్చర్ల మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు మంగళవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని కలిసి తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడారు. మంచి చేసే ప్రభుత్వానికి అండగా నిలిచి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.

### బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నియోజకవర్గంలోని బాలానగర్, మిడ్జిల్, రాజాపూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బాలానగర్ మండలం వాయలకుంట తండాకు చెందిన 50 మంది కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ కండువాలు కప్పుకున్నారు. అలాగే మిడ్జిల్ మండలం వేముల గ్రామానికి చెందిన వారుసభ్యురాలు జంగమ్మ, యూత్‌కాంగ్రెస్ నాయకుడు కేశవులుతో పాటు 30 మంది నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజాపూర్ మండలం మల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించాలి

జడ్చర్లటౌన్, నవంబర్ 7 : దీపావళి సందర్భంగా పటాకుల వ్యాపారులందరూ దుకాణాలు ఏర్పాటు కోసం అగ్నిమాపకశాఖ అనుమతులు తీసుకోవాలని అగ్నిమాపకశాఖాధికారి పద్మయ్య సూచించారు. జడ్చర్ల అగ్నిమాపకశాఖ కేంద్రంలో మంగళవారం బాణ సంచా వ్యాపారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టపాకాయల దుకాణంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. బాణ సంచా దుకాణలు ఏర్పాటు కోసం సంబందిత అధికారులకు దరఖాస్తుతో పాటు ఏఈ5 ఫారం, సెల్ఫ్ అఫిడవిట్, చలానా రసీదు, ఆధార్, ఫొటో జతపరిచి దరఖాస్తు చేయాలన్నారు. అనంతరం టపాకాయల దుకాణల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గండీడ్, నవంబర్ 7 : కాంగ్రెస్, బీజేపీ ఎన్నికల్లో లబ్ధి కోసమే లేని పోని హామీలు ఇస్తు బీసీలను మోసం చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు పరిగి నియోజకవర్గ ఇన్‌చార్జి నాగేందర్ గౌడ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల జనాభా లెక్కలను తెల్చని బీజేపీ పార్టీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీలను మోసం చేస్తున్నాయని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పరిగి మీటింగ్‌లో తను వికారాబాద్ జిల్లా వాసినని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో కొడంగల్‌తో సహ అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ తప్పకుండ విజయం సాధించబోతుందని ఇందులో ఏమాత్రం సందేహం లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షుడు పెంట్యానాయక్, భిక్షపతి, కొండాపూర్ సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు గోపాల్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, అశోక్‌గౌడ్, తిర్మల్‌రెడ్డి, నాగేశ్, రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

## జడ్చర్లలో 4 నామినేషనులు దాఖలు

జడ్చర్ల, నవంబర్ 7 : జడ్చర్ల అసెంబ్లీకి మంగళవారం 4 నామినేషన్లు దాఖలైనట్లు జడ్చర్ల రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు తెలిపారు. జడ్చర్ల అసెంబ్లీకి ఇప్పటి వరకు మొత్తం 6 నామినేషన్లు దాఖలైనాయి. మంగళవారం బహుజన ముక్తి పార్టీ నుంచి జడ్చర్ల ఇందిరానగర్ కాలనీకి చెందిన ఇమ్మడి ఆనంద్ నామినేషన్ వేశారు. అదేవిధంగా బీజేపీ నుంచి చిత్తరంజన్‌దాస్ గోవా సీఎం ప్రమోద్‌సావంత్‌తో కలిసి వెళ్లి నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అదేవిధంగా ఆర్.సీపీఐ నుంచి తాడూర్ మండలం బలాన్‌పల్లికి చెందిన వెల్‌జాల్ బసవయ్య నామినేషన్ వేశారు. జడ్చర్ల మండలం మర్రిచెట్టుతండాకు చెందిన శంకర్‌నాయక్ ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు వేసినట్లు రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు తెలిపారు. జడ్చర్ల అసెంబ్లీకి ఇప్పటివరకు ఆరు నామినేషన్‌లను వేశారు. కార్యక్రమంలో జడ్చర్ల ఏఈఆర్‌వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జోరుగా ప్రచారం



జడ్చర్ల : దేవునిగుట్టతండా ప్రచారం చేస్తున్న రాములునాయక్



నవాబ్ పేట : కారుకొండలో ప్రచారం చేస్తున్న నాయకులు

బాలానగర్, నవంబర్ 7 : ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ యూత్ వింగ్ మండలాధ్యక్షుడు సుప్ప ప్రకాశ్ అన్నారు. మంగళవారం చింతకుంటతండాలో యువకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. అదేవిధంగా పెద్దరేవల్లిలో బీఆర్ఎస్ నాయకులు శశికాంత్‌రెడ్డి, రాజుగౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పరమేశ్వర్, లింగారెడ్డి, కుర్వ శ్రీను, మధు, శ్రీకాంత్, రవి, శ్రీకాంత్, రాంలాల్ పాల్గొన్నారు.

### మిడ్జిల్‌లో..

మిడ్జిల్, నవంబర్ 7 : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిసాయని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాండు, ఎంపీపీ సుదర్శన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతోపాటు బోయిన్‌పల్లి, వేముల, కొత్తపల్లి, చిల్వేర్, వాడ్యాల్, రాణిపేట గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బాలయ్య, దానియేలు, శ్రీనివాసులు, భాస్కర్, శేఖర్, కరుణాకర్‌రెడ్డి, బుచ్చయ్య, వెంకట్‌సాగర్ పాల్గొన్నారు.

### నవాబ్ పేటలో..

నవాబ్‌పేట, నవంబర్ 7 : బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కారుకొండ, యన్మన్‌గండ్ల గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు లక్ష్మమ్మ, జయమ్మ, మాజీ ఎంపీపీ నారాయణ, డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ రాంప్రసాద్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు శంకర్ పాల్గొన్నారు.

### రాజాపూర్‌లో..

రాజాపూర్, నవంబర్ 7 : కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని భారీ మోజార్టీతో గెలిపిద్దామని ఎంపీపీ సుశీల, జెడ్పీటీసీ మోహన్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇబ్రహీంపల్లి, నర్సింగ్‌తండాలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే ప్రజా సంక్షేమం బాగుంటుందని ఎంపీటీసీ అభిమన్యురెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అలాగే బాలానగర్ మండలంలోని వాయిల్‌కుంటతండాకు చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, పాల్గొన్నారు.

### అభివృద్ధికి పట్టం కట్టండి

జడ్చర్ల, నవంబర్ 7 : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లి చీకట్లేనని దేవునిగుట్టతండా సర్పంచ్ రాములునాయక్ అన్నారు. మంగళవారం జడ్చర్ల మండలంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తరపున జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామాలు, తండాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ గులాబీ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరుతున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్నారు. మంగళవారం పెద్దపల్లి, దేవునిగుట్టతండా, చిన్నపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సదర్భంగా దేవునిగుట్ట సర్పంచ్ రాములు నాయక్ మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మరోసారి పట్టంకట్టాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్ పాల్గొన్నారు.